epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 139 | గురువారం | 24.10.2024



# కీచక సీఐ

## వరంగల్‌లో రెచ్చిపోతున్న ఖాకీలు

- కమిషనరేట్ పరిధిలో వరుస ఘటనలు
- పోలీసు శాఖకు మాయని మచ్చతెస్తున్నరు
- తాజాగా మైనర్ బాలికపై సీఐ అత్యాచారయత్నం
- పాక్సో కేసు నమోదు

**పోలీసు అంటే ఓ భరోసా.. ఆపదలో ఉంటే రక్షిస్తారనే ఓ నమ్మకం.. కానీ, రక్షణ ఇవ్వాల్సి వారే భక్షకులుగా మారుతున్నారు. సాయం కోసం వచ్చిన వారిని, సహ ఉద్యోగులకు వల వేస్తున్నారు. లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. గతేడాది నుంచి వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఈ ఘటనలు ఎక్కువ అవుతున్నాయి. ఇలా కొందరు కీచక పోలీసుల తీరు ఓరుగల్లు పోలీసులకు మాయని మచ్చ తెస్తోంది. తాజాగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ఓ మైనర్ బాలిపై సీఐ అత్యాచారయత్నం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.**

**- మన చౌరాస్తా ప్రతినిధి, వరంగల్**




**వరంగల్ పోలీస్ కమిషనరేట్** పరిధిలోని మామునూర్ పీఎస్ లో సీఐగా పని చేసిన మంతెన రవి కుమార్‌ను అక్టోబర్ 6న మల్టీజోన్ 1 ఐజీ ఆఫీస్ కు అటాచ్ చేశారు. సదరు సీఐ వడ్డెపల్లిలోని ఓ అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్నాడు. కాగా ఈ నెల 9న తన అపార్ట్ మెంట్ లోనే నివాసం ఉంటున్న మైనర్ బాలిక అదే కారిడార్ లో తన ఫ్రెండ్ మాట్లాతుంటే చూశాడు. వెంటనే సీఐ ఆ అబ్బాయిని పంపించేశాడు. బాలికను తన ఇంట్లోకి రమ్మని చెప్పాడు. భయంతో ఆమె సీఐ ఇంట్లోకి వెళ్లింది. రాగానే బెడ్ రూమ్ లోకి లాక్కెల్లి.. బాలికపై సీఐ అత్యాచారయత్నం చేశాడు. బలవంతంగా బాలిక సెల్ ఫోన్ నుంచి తన అధికారిక ముబైల్ కు మిస్డ్ కాల్ కూడా ఇచ్చి కన్ఫమ్ చేసుకున్నాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరింపులు చేశాడు. ఇంటికి రాగానే తల్లిదండ్రులకు బాలిక జరిగిన విషయం చెప్పింది. మంగళవారం కాజీపేట పోలీసులకు కంప్లైంట్ చేశారు. సీఐపై లైంగిక వేధింపులు, పోక్సో కేసు నమోదు చేశారు. ప్రస్తుతం సీఐ పరారీలో ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

### గతంలోనూ పలు ఘటనలు...

**కేయూ రాణాల్లో** పనిచేసిన ఎస్సై అనిల్ మరో ప్రభుత్వశాఖలో పనిచే స్తున్న ఉద్యోగిని వేధించాడు. మహిళ భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**గత ఏడాది** పోలీసు కమిషనరేట్ పరి ధిలో పని చేస్తున్న ఓ ఇన్‌స్పెక్టర్, మహిళ ఎస్సైతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. భర్త ఫిర్యాదు మేరకు విచారణ చేసిన అధి కారులు ఇన్‌స్పెక్టర్, ఎస్సై ఇద్దరిని సస్పెండ్ చేశారు.

**జయశంకర్ భూపాలపల్లి** జిల్లాలో పని చేస్తున్న సీఐ సంపత్ కేయూ రాణా పరిధిలో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమె కూతురు పైనా అత్యాచారం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

**పోలీసు శాఖలోని** ఇతర డిపార్టమెంట్‌లో పనిచేస్తున్న సీఐ చింతగట్టు సమీపంలో గెస్ట్ హౌజ్ లో మహిళతో ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లేసరికి మహిళను తప్పించాడు. అనంతరం పోలీసులు దీనిపై విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారు.



# పకడ్బందీగా సామాజిక సర్వే

## జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మన్ సి నిరంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాదులోని బీసీ కమిషన్ కార్యాలయం నుండి బిసి కమిషనర్ సభ్య కార్యదర్శి బాలమాయ దేవి అధ్యక్షతన గూగుల్ జూమ్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయము నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... ఇది అన్ని వర్గాలకు చెందిన సర్వే అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ రెండవ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ కలెక్టరేట్లో పార్లమెంట్ సభ్యులు శాసనమండలి సభ్యులు శాసనసభ్యులు పాల్గొనే విధంగా ముందస్తు సమాచారాన్ని ఇచ్చి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. దరఖాస్తు చేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాటును ఇవ్వడం జరుగుతుందని వాటిని ఒక్కొక్కరు ఐదు సెట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అందుకు తగిన విధంగా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాలలో సామాజిక ఆర్థిక రాజకీయ విశ్లేషణ సర్వే పై అవగాహన పరచాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...జనగామ జిల్లాకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్ ను సమగ్రంగా పూరించి 5 సెట్లను హన్మకొండ కలెక్టరేట్ లో నవంబర్ రెండవ తేదీ న సమావేశం ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని, దరఖాస్తులను బి.సి.కమిషన్ కు అందజేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ అధికారి రవీందర్ పాల్గొన్నారు.



# బచ్చన్నపేటలో కేంద్ర బృందం పర్యటన

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రటరీ, శుభోత్ యాదవ్, కేంద్ర భూగర్భ జల బోర్డు (దక్షిణ ప్రాంత ) రీజినల్ డైరెక్టర్ కృష్ణ మూర్తి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని గంగాపూర్, నాగిరెడ్డి పల్లి, పడమటి కేశ్వాపూర్ గ్రామాలలో పర్యటించారు. 2019-20లో కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ నుంచి సుమారు రూ.2.50 కోట్లతో 6 చెక్ డ్యామ్ లు, ఒక భూగర్భ చెక్ డ్యామ్, 8 ఫీజో మీటర్ బోరు బావులు, 18 బోర్ వెల్ రీఛార్జ్ బావులు వేయడం జరిగింది. ఈ పనులు కేంద్ర బృందం పరిశీలించారు. ఈ మూడు గ్రామాల్లో చేయడం వలన భూ గర్భ జాలాల మట్టం పెరిగిందని, ఈ గ్రామాల్లో పంటలు పండించే సాగు విస్తీర్ణం పెరిగిందని ఈ గ్రామా ల రైతులు అధికారులకు తెలిపారు. ఇలాంటి ప్రాజెక్ట్ లు మన జనగాం జిల్లాకు మరికొన్ని మంజూరు చేయాలని జిల్లా గ్రామీణ భివృద్ధి అధికారి యన్ వసంత, కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ఐఎస్ శుభోత యాదవ్ ను కోరారు. దీనికి గాను వారు తప్పకుండ పరిశీలించి మంజూరు చేస్తాం అని తెలిపారు. మరియు జిల్లా లోని ప్రభుత్వ కార్యాలయాలో రూఫ్ టాప్ రీఛార్జ్ పిట్స్ లకు ప్రణాళికలు పంపితే తక్షణమే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో జిల్లా డిఆర్డిఓ ఎన్.వసంత, క్లస్టర్ టీఏ శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్లి కార్జున్, ఏపిఓ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, మండల్ టి ఏ లు గ్రామస్తులు మాజీ సర్పంచ్ బంధారపు సుశీల, అంజి రెడ్డి, నవీన్, మహేందర్ పాల్గొన్నారు.

# కొమ్మూరికి ఏం హోదా ఉంది?



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కొమ్మూరి ఏ హోదా ఉంది అని వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంబించడానికి వస్తుండని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ ప్రకటనలో ప్రశ్నించారు. ఏ హోదాతో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రతాప్ రెడ్డి ప్రారంభస్తున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని, జనగామ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన బుద్ది రాలేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా మీకు ఒక్కసారి కాదు నాలుగు ఎన్నికల నుంచి చికొట్టిన మీకు బుద్ది రావడం లేదా అని ప్రశ్నించారు. శాసనసభ్యులుగా ఓడిపోయినా మీకు రేవంత్ ప్రభుత్వం ఓడిపోయినా ఎమ్మెల్యే లకు ప్రోటోకాల్ ఉందని ఏమైనా జీవో తీస్కోంచిందా అన్నారు. రాజ్యాగ విలువలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కుతుందన్నారు. కొమ్మూరి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు. నాలుగు పార్టీలు మారిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి కేసీఆర్, హరీష్ రావు కేటీఆర్, పల్లా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మీరు ఇప్పుడు చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే హోదా కూడా కేసీఆర్ పుణ్యమే అని గుర్తుచేశారు.



# కేంద్రాల్లో వసతులు కల్పించాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో అన్ని వసతులు కల్పించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ కోరారు. ఈ మేరకు బుధవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రాల్లో గన్ని బ్యాగుల కొరత లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని, ప్రతి సంవత్సరం మాదిరిగా రవాణా సౌకర్యాలలో కాంట్రాక్టర్లు లారీలు సక్రమమైన టైంలో పంపక అకాల వర్షాలతో రైతుల ధాన్యం తడిసి మధ్యన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ధాన్యం కాంట పూర్తయిన వెంటనే ప్రభుత్వం మిల్లులకు తరలించే విధంగా చూడాలన్నారు.

# చట్టాలను పక్కగా అమలు చేయాలి

**దేవరుప్పుల , మన చౌరాస్తా :** దేవరుప్పుల మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ దాసగాని సుమ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళలు,ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,అమ్మాయిలపై జరుగుతున్న అఘాయిత్యాల పైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై మహిళా భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, డిమాండ్ చేశారు. రోజు రోజుకి మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతూనే ఉన్నాయని,సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో మెరుగ్గా పనిచేస్తున్న తరుణంలో ఇలాంటి సమస్యలు మహిళలకు ఇంతగానో ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. పాలకవర్గాలు తక్షణమే జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో మహిళలపై ప్రత్యేకంగా చర్చలు జరిపి రాష్ట్రంలో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని, ప్రభుత్వాలు మహిళల అవగాహన ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళలకు విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించాలని, లేనిపక్షంలో ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కోకన్వీనర్ కీర్తన,నాయకులు మానస, ధన్వంతి,చందన,కావ్య పాల్గొన్నారు.

Local News



# ఇచ్చిన హామీలను అమలుచేస్తున్నాం..

## మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఎలక్షన్లలో ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎలక్షన్ లలో ఇచ్చిన హామీలను అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వడ్లు విక్రయించు కోవాలని సన్న వడ్లలకు 500 బోనస్ చెల్లిస్తామని పేర్కొన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దనితెలియజేశారు.రైతులకు వ్యవసాయ పనిముట్ల మీద ఉన్న అన్ని సబ్సిడీలను ఎత్తేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ అని ఎద్దేవా చేశారు.పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని ఇవ్వక పోవడం,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పిఎగనామం పెట్టడం గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలని తీసుకువచ్చిన జాతీయ పార్టీకి సహకరించిన కెసీఆర్ కిచెల్లుతుందని అన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగు చేస్తూ ఉద్యోగ నియామకాల ప్రక్రియ ప్రారంభించామని,ప్రజలు,రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత,డిపిఎం వినిత ఏపీఎం నాగేశ్వరరావు,సిసి విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకలబాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు, మహాత్మా చారి, జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్,నల్లగొని బాలకిషన్, ఇజ్జగిరి రాములు,ఆముదాల మల్లారెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు వెంకట్, మాసుద్, దేవరకొండ రమేష్,దిడిగే రమేష్,గాలికృష్ణ,జ్యోతి బాస్కర్,రాజేష్, మహిళ సంఘం సభ్యులు దేవరకొండ లత,కొయ్యడభవని,బైరిరజిత,సమ్మక్క,దేవి,వివోఏ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812



## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతు ధర పొందాలని చేర్యాల మార్మెట్ చైర్‌పర్సన్ నల్ల నాగుల శ్వేత వెంకటాచారి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ అన్నారు. బుధవారం మండలంలోని పోచన్నపేట, బసిరెడ్డిపల్లి గ్రామాల లో ఐకేపి ఆద్వర్యంలో, కట్కూర్, బండనాగారం , బోనకొల్లుర్, లక్ష్మాపూర్, కేశిరెడ్డిపల్లి , గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం ధర రూ.2,320, బీ గ్రేడ్ రూ.2,300 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందన్నారు. గ్రామాల్లో దళారులకు ధాన్యంను తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, సీఈఓ కాశ బాలస్వామి,డిపిఎం వినత, ఏపిఎం నాగేశ్వరరావు, సీసీలు సత్యనారాయణ, తిరుమల ,వివో అధ్యక్షురాలు దంతురి బాలామణి, కొనుగోలు కమిటీ నిర్వాహకులు జి.స్వరూప, కె.రాధిక, ఎమ్.బాలామణి,వివోఎ ప్రేమలత,లలిత,బసిరెడ్డిపల్లి మహిళల సంఘం సభ్యులు గార్లపటి భాగ్యలక్ష్మి, వంగపల్లి కల్పన, చెప్యాల భులక్ష్మి, చెప్యాల లక్ష్మి, ఎద్దు లలిత, వివొఎ దయ్యాల మాధవి, పలు గ్రామాల్లోను మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీల సభ్యులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దేశ్వర ఆలయంలో 'శివ లీలామృతం'

బచ్చన్నపేట, మన చౌరాస్తా: శ్రీసిద్దేశ్వర స్వామి దేవాలయంలో బాల బ్రహ్మానంద సరస్వతి స్వామీజీ నైమిశారణ్య పిఠాధి పతుల వారిచే శివ లీలామృతం గూర్చి ప్రవచనం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ భక్తులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి వంశీ, ఆలయ ముఖ్య అర్చకులు ఓం నమశ్శివాయ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలంలో పాతదొమ్మాటలో బుధవారం సీపీఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ గుజ్జుక కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చేర్యాల సీపీఎం మండల శాఖ కార్యదర్శి కొంగరి వెంకట్ మావో మాట్లాడుతూ పాత దొమ్మాట, కొత్త దొమ్మాట ఈ రెండు గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల బీటి రోడ్డు నిర్మాణం చేపట్టి ఈ గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ రెండు గ్రామాల మధ్య మట్టి రోడ్డు ఉండడం వలన వర్షాలకు గుంతల మయమై వాహనాలు నడిచే పరిస్థితి లేదని చిన్న వర్షానికి బురదమయం అయిపోతున్న ఈ రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టి దీన్ని బీటి రోడ్డు గా మార్చాలన్నారు. అందుకు సరిపడా నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్ వంకాయల మైపాల్ రామగల శంకర్ డప్పు నర్సింలు లింగాల నరసయ్య ఒగ్గు నర్సింలు తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

మన చౌరాస్తా

24.10.2024 గురువారం



# కాటుక కళ్లు .. కవ్వించే నవ్వు

**మన చౌరాస్తా, సినిమా :** ప్రియాంకా అరుళ్ మోహన్.. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన గ్యాంగ్ లీడర్ సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. తొలి సినిమాతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది . అందం అభినయం ఉన్న ఈ బ్యూటీ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతోంది. ఈ ముద్దుగుమ్మ తెలుగు తమిళం, కన్నడ భాషల్లోని సినిమాల్లో నటించింది. తెలుగులో గ్యాంగ్ లీడర్ సినిమా తర్వాత శర్వానంద్ తో కలిసి శ్రీకారం అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రియాంక 1994 నవంబరు 20లో తమిళనాడు రాష్ట్రం చెన్నైలో పుట్టింది. ఆమె చదువంతా చెన్నైలో పూర్తి చేసింది. ఆమె సినిమాల్లోకి రాకముందు థియేటర్ ఆర్ట్స్ చేసింది. బెంగుళూరులో స్టేజ్ షోల్లో పాల్గొన్నది. రీసెంట్ గా నాని హీరోగా నటించిన సరిపోదా శనివారం సినిమాతో హిట్ అందుకుంది ఈ అమ్మడు. ఈ సినిమా తర్వాత తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఓజీ సినిమాలోనూ నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది. రెగ్యులర్ గా ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది. తాజాగా ఈ భామ బ్లాక్ కలర్ చీరలో అదిరిపోయే ఫొటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు.